సర్వీసు రోడ్లకు మోక్షమెన్నడు?

- రహదారిపై ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్
- ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో తరచూ మొరాయిస్తున్న ట్రాఫిక్ సిగ్నల్స్
- పూర్తిస్థాయి సర్వీసు రోడ్లు లేక ప్రమాదాలు జరుగుతున్న వైనం



రోడ్డుపైనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్తంభం

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లో ఉన్న రాజీవ్ రహదారికి పూర్తిస్థాయిలో సర్వీసు రోడ్లు లేక పోవడంతో చాలా మంది ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. ఎన్టీపీసీ రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించు కోవడం లేదు. కమిషనరేట్ ఎదుట ఉన్న సర్వీసు రోడ్డు పక్కన వరద కాలువ ఉంది. అయితే దానికి సైడ్ గ్రిల్ లేకపోవడంతో గతంలో ఒక కారు కూడా దానిలో పడిన ఘటన చోటుచేసుకుంది. అలాగే మల్యాపూర్ రోడ్ వద్ద సర్వీసు రోడ్డు, మెయిన్ రోడ్డుకు వెళ్లే దారి అస్తవ్యస్తంగా ఉంది. ముళ్ల పొద లతో పాటు రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం, దాని పక్కనే ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నాయి. రాత్రి సమయంలో ఈ దారి గుండా వచ్చే వారు చీకటిలో దారి కనిపించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ తరచూ మొరాయించడంతో వాహనదారులు రోడ్డు దాటాలంటే భయపడుతున్నారు.

ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు..

రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల బారి నుంచి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రతీరోజు సూచించే సంబంధిత అధికారులు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్ రహదారి మల్యాపూర్ క్రాస్ రోడ్, ఎన్టీపీసీ మెటీరియల్ గేట్, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్, మేడిపల్లి సెంటర్‌ల వద్ద చాలా ప్రమాదాలు జరిగి ప్రాణాలను కూడా కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.

విద్యుత్ స్తంభం తొలగించాలి



పోలీస్ కమిషనరేట్ సర్వీసు రోడ్డు మల్యాపూర్ క్రాస్‌రోడ్ మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి. వాటిని తొలగించే వరకు వాటికి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి. వరద కాలువకు సైడ్ గ్రిల్ ఏర్పాటు చేయాలి. కాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. రాజీవ్ రహదారికి పూర్తిస్థాయిలో సర్వీసు రోడ్డును నిర్మించాలి. – ప్రసాద్, అన్నపూర్ణకాలనీ

ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారు



గత పాలకుల నిర్లక్ష్యంతో రాజీవ్ రహదారి సర్వీసు రోడ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. పట్టణంలో ఉన్న ప్రధాన రహదారికి సర్వీసు రోడ్డు లేకపోవడంతో వాహనదారు లు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యారు. సర్వీసు రోడ్ల నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగించేందుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు చర్యలు తీసు కుంటున్నారు. – మొహమ్మద్ రహీం, సెక్రటరీ, డీసీసీ



కోల్‌సిటీ: గోదావరిఖనిలోని దుర్గానగర్‌లో తాగునీరు వృథాగా పోతోంది. రెండు నెలలుగా కంది రవీందర్‌రెడ్డి ఇంటి ఎదుట పైప్‌లైన్ లీకేజీ అవుతోంది. సమస్య పరిష్కరించాలని ఇటీవల దుర్గానగర్ లేఅవుట్ కాలనీ అధ్యక్షుడు పందిళ్ల బుచ్చిరెడ్డి, కార్యదర్శి కంది రవీందర్‌రెడ్డి తదితరులు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌ను కలిసి విన్నవించారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసు లు మండిపడుతున్నారు. సీసీరోడ్డు డ్యామేజ్ కావడంతోపాటు వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారని వాపోయారు. అధికారులు మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సీహెచ్ శ్రీకాంత్, నగరపాలక కమిషనర్, ఫోన్ : 98499 05878

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46608

క్లుప్తంగా

సమాజ సేవలో ముందుండాలి



బారికేడ్లతో ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: సమాజ సేవలో ప్రతీఒక్కరు ముందుండాలని ఏసీపీ గజ్జి కృష్ణ అన్నారు. పట్టణంలో డెంటిస్ట్ వైద్యురాలు మహాలక్ష్మి 10 బారికేడ్లను తయారు చేయించి పోలీసులకు ఇవ్వగా శుక్రవారం ఏసీపీ వైద్యు రాలిని అభినందించారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, అశోక్‌రెడ్డి, శ్రీధర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గణపతి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వా మి ఆలయంలో ఉన్న శ్రీసాంబ శివాలయంలో గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి రమేశ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ముత్తారం: మండలంలోని మచ్చుపేట, లక్కారం, కాజిపల్లి, పోతారంలో అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో సురేశ్ ఆక స్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలిం చారు. అలాగే గ్రామ పంచాయతీలో ఓటరు లిస్టును పరిశీలించారు.

ఇంటింటా ఓటరు సర్వే చేయాలి



సూచనలు చేస్తున్న తహసీల్దార్ సుమన్

ముత్తారం: గ్రామాల్లో ఓటరు సర్వే చేయాలని ముత్తారం తహసీల్దార్ సుమన్ ఆదేశించారు. ముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో శుక్ర వారం బీఎల్‌వోలకు నిర్వహించిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించిన వారి పేర్లను తొలిగించాలని సూచించారు. ఓటరు సర్వేపై ట్రైనర్ శ్రీధర్ పలు సలహాలు, సూచన లు చేశారు. డీటీ షఫీ అహ్మద్, సిబ్బంది భవానీ ప్రసాద్, శ్రీధర్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో ఎం.ఏ.అలీం ఆకస్మికం గా సందర్శించారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్ గది తదితర విభాగాలతో పాటు విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. కిచెన్‌లో 8 మందికి గాను నలుగురు మాత్రమే ఉండడాన్ని ఎంపీడీవో ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలిచ్చారు.

ఎయిడ్స్ అవగాహనపై యూత్ ఫెస్టివల్

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టి వల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా 2కే రన్, డ్రామా కాంపిటీషన్, రీల్ కాంపిటీషన్స్ నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు ఎయిడ్స్ రోగవ్యాప్తికి కారణాలు, నివారణ చర్యల గురించి మాట్లా డారు. ఎయిడ్స్ రాకుండా జాగ్రత్త పడడం చాలా ముఖ్యమన్నారు. వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారి జీవితకాలాన్ని పెంచుకోవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ, ఐసీటీసీ కౌన్సిలర్ కె.శంకర్, వైఆర్‌జీకే కోఆర్డినేటర్ జి.మధుకర్, వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీం



అవగాహన కల్పిస్తున్న షీ టీం బృందం

యైటింక్లయిన్‌కాలనీ: మహిళల భద్రత కోసం షీ టీంలు పనిచేస్తున్నాయని జిల్లా షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న అన్నారు. రామగిరి మండలం వెం కట్రావుపల్లి కేకేనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశా లలో శుక్రవారం విద్యార్థులకు షీటీంపై నిర్వహిం చిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్‌పై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. మహిళల, ఆడపిల్లల రక్షణ కోసం ప్రతీరోజు ప్రధాన చౌరస్తా ఏరియాల్లో, జనసమీకరణ ప్రాంతాల్లో కళాశాలల వద్ద షీటీం బృందాలు నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఎవ రైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెం టనే షీటీం నంబర్ 63039 25700కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్‌కు మోసాలకు గురైన వారు 1930 నంబర్‌కు ఫోన్ చేసి వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. షీటీం బృందం స్నేహలత, సురేశ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి బదిలీ సహజం



సన్మానిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్

సుల్తానాబాద్: ఉద్యోగులకు బదిలీలు సహజమేనని సింగిల్‌విండో చైర్మన్, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో కోఆపరేటివ్ అసి స్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌కుమార్ బదిలీపై హుజూ రాబాద్ వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సన్మానిం చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి సంతోష్‌కుమార్, శ్యాం, రాజు, డైరెక్టర్లు సురేశ్‌రెడ్డి, సంతోష్‌కుమార్, ఓదెలు పాల్గొన్నారు.

నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని: జీవోలకే పరిమితమైనా.. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పను లు చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చం దర్ ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, మహంకాళి స్వామి హితవు పలికారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పట్టుబట్టి ఈప్రాంత అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు విడుదల చేయించి మంత్రి చేతులు మీదుగా పనులు ప్రారం భించారన్నారు. పదవిని కోల్పోయిన నైరాశ్యంతో నిధులు తమవే అంటూ కేసీఆర్, కేటీఆర్ చిత్రప టాలకు క్షీరాభిషేకం చేశారని విమర్శించారు. సమా వేశంలో నాయకులు తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాశ్, బొమ్మక రాజేశ్, యుగంధర్, యాకూబ్, మాలెం మధు, నాయిని ఓదెలు, అనుమ సత్య నారాయణ, కళ్యాణి సింహాచలం, మారంగుల రమేశ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై సమావేశం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో బీజేపీ నూతన సభ్యత్వ నమోదుపై శుక్రవారం పార్టీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 1న మొదలయ్యే సభ్యత్వ నమోదులో పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో 50వేల మంది సభ్యత్వాలకు తగ్గకుండా చూడాలని అసెంబ్లీ ప్రముఖ్ సంపత్‌రావు సూచిం చారు. ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీ సంస్థాగత నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు. రాష్ట్ర కార్య వర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, నాయకులు తం గేడ రాజేశ్వర్‌రావు, ఈర్ల శంకర్, గుడ్ల సతీశ్, కం దుల రాజేందర్, జాపతి రాజేశ్, ఉమేశ్, సతీశ్, వేణు, ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ ఎలక్షన్

గోదావరిఖనిటౌన్: స్థానిక రమేశ్‌నగర్‌లోని ఉషోదయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో మాక్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాల నిర్వాహ కుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శైలజ, జయపాల్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, శ్రీధర్, కిశోర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

సుల్తానాబాద్: హాస్టల్ చుట్టుపక్కలా విషజ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు అనుదీప్ కోరారు. పట్టణంలోని శాస్త్రినగర్, పూసాల, అశోక్ నగర్, గాంధీనగర్‌లో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టళ్లలో డెంగీ నివారణకు శుక్రవారం స్ప్రే చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వీహెచ్ ఎస్ఎంసీ సమావేశంలో యుక్త వయస్సు బాలికలు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవ గాహన సమావేశం నిర్వహించారు. కమిషనర్ శోభా, శంకర్, పల్లె వెలుగు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **ఓసీపీ–1లో ఫిట్టర్‌కు గాయాలు**

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–3 పరిధిలోని ఓసీపీ–1లో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఫిట్టర్ కార్మికుడు గాయాలపా లయ్యాడు. గనిలోని కే–10షావల్ వద్ద మరమ్మతు చేసే క్రమంలో ఫిట్టర్ నిచ్చెన ద్వారా షావల్ పైకి ఎక్కుతున్న సమయంలో అదుపుతప్పి కింద పడ డంతో గాయాలయ్యాయి. గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించగా హైదరాబాద్ రెఫర్ చేశారు.

● **కొవ్వొత్తుల ర్యాలీ**

గోదావరిఖని: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేయడంతో పాటు బంగ్లా దేశ్‌లో హిందువులపై దాడులకు వ్యతిరేకంగా శుక్ర వారం రాత్రి స్థానిక ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్, సాలోమోను రాజ్, ఉపా ధ్యక్షులు రవిపాల్, ప్రహర్షి, థామస్, ప్రభాకర్, సదానంద్, ప్రకాశ్, జోసఫ్ పాల్గొన్నారు.

● **ఏఐటీయూసీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి**

గోదావరిఖనిటౌన్: సింగరేణి కార్మికురాలు, దళిత మహిళ జనగామ స్వప్నను కులం పేరుతో దూషిం చి, దాడి చేసి గాయపరిచిన ఏఐటీయూసీ నాయ కుడు మడ్డి ఎల్లయ్యపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయ కులు కోరారు. వరంగల్‌లో జరుగుతున్న సీపీఐ మహాసభల్లో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయ ణ, రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిని శుక్రవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ కలిసి వినతిపత్రం అందజేశారు.

● **ఉచిత హోమియో వైద్య శిబిరం**

ధర్మారం: మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ధర్మారం హోమియో వైద్యురాలు అరుణ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ శిబిరంలో 85 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

● **మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం**

పాలకుర్తి: ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలు శుక్రవారం బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. మొద టిరోజు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలికలకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు.

● **నేడు రైతులకు అవగాహన**

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి రైతువే దిక భవనంలో ఈనెల 24న 10:30 గంటలకు వరిసాగులో మెలకువలు, తడి, పొడి సాగు సస్యర క్షణ చర్యలపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ స్వప్న తెలిపారు.

● **రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటు**

సుల్తానాబాద్: రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటని డీసీసీ ఉపాధ్యక్షుడు మిను పాల ప్రకాశ్‌రావు, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం లో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రైతు లకు రూ.2లక్షల రుణమాఫీ చేయడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు అబ్బయ్యగౌడ్, కుమార్, కిశోర్, రాజలింగం, సురేశ్‌రెడ్డి, రవి, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

● **కనగర్తిలో వాహనాల తనిఖీ**

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనగ ర్తిలో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలను శుక్రవారం తనిఖీ చేశారు. కనగర్తి గ్రామం మీదుగా సుల్తానాబాద్, జమ్మికుంట వైపులకు వెళ్లే అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

● **పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం**

ఓదెల: పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం అవుతాయని డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అన్నారు. మండలం లోని ఇందుర్తి, గుంపుల గ్రామాలను శుక్రవారం సందర్శించారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

● **అడల్ట్ బీసీజీ టీకాపై అవగాహన**

జూలపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్‌పై ఇన్‌చార్జి మండల వైద్యా ధికారి నిస్సీ క్రిస్టీనా అవగాహన కల్పించారు.

● **విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యం పెంచాలి**

జూలపల్లి: విద్యార్థులకు పాఠశాలల్లో అభ్యసనా నైపుణ్యాలు పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి కవిత సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫిజియోథెరపీ, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీపై ప్రాథమిక, యూపీఎస్, హెచ్ఎస్, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల హెచ్ఎంల సమావేశాన్ని ఎంఈవో కవిత అధ్యక్ష తన నిర్వహించారు.

● **పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా జాడి శ్రీనివాస్**

ధర్మారం: పీఆర్‌టీయూ మండల మండల అధ్యక్షు డిగా జాడి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి ఆకుల రాజన్న ప్రకటించారు. ధర్మారంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జయను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు రాజన్న ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షుడు దుంపేటి రాజేశం పాల్గొన్నారు.

● **నేత్రదాత కుటుంబానికి అభినందన**

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ సంతోష్‌నగర్‌కు చెందిన బొడ్డుల రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దారు. కాగా మృతురాలి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతురాలి సంస్మరణ సభ నిర్వహించి అభినందన పత్రం అందించారు.

ఐఎఫ్‌టీయూ మహాసభ విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఐఎఫ్‌టీయూ 8వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ అన్నారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ గౌతమ్ గెస్ట్ హౌస్ ఆవరణలో శుక్రవారం కాంట్రాక్ట్ కార్మికుల తో కలిసి మహాసభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో పూణేలో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ 8వ జాతీయ మహాసభల్లో సింగరేణిలోని అన్నివర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లచ్చన్న, రాంచందర్, ముత్తయ్య, సంపత్, నిర్మల, లక్ష్మి, విజయ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సభ్యులు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని రాఘవాపూర్‌లో మహి ళా సాధికారత కేంద్రం అవగాహన సదస్సు శుక్ర వారం నిర్వహించారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098, 14567, 155326 గురించి వివరించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, స్వప్న, ఫైనాన్స్ లిటరసీ, సంధ్యారాణి, పద్మ, మాధవి పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేయాలి

రామగిరి: బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఆసుపత్రి సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేయా లని శుక్రవారం మండల వైద్యాధికారి ప్రదీప్‌కు గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజే శారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో ఆసుప త్రికి వస్తున్నారని, ప్రసూతికి సంబంధించిన సేవ లకై మహిళలు ఇబ్బంది పడకుండా ఆసుపత్రి స్టాఫ్‌నర్స్‌లను ఇక్కడే కొనసాగించాలని వినతిప త్రంలో కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు కల్వల శం కర్, నాయకులు దాసరి శివ, అనవేణి రాయమల్లు, దుర్కి కొమురయ్య, నేదురు సురేశ్, రంగం మధు, పోతరవేణి శంకర్, పరికిపండ్ల గణపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మనోజ్



నియామక పత్రం అందిస్తున్న ఆర్.కృష్ణయ్య

సుల్తానాబాద్‌రూరల్: జాతీయ బీసీ సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షుడిగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లికి చెందిన తాళ్లపల్లి మనోజ్‌గౌడ్‌ను నియ మించారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని శుక్రవారం హైదరాబాద్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అం దించారు. మనోజ్‌గౌడ్ మాట్లాడుతూ తన నియా మకానికి సహకరించిన ఆర్.కృష్ణయ్యకు, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్‌కు కృత జ్ఞతలు తెలిపారు.

ఆటో జేఏసీ సమావేశం విజయవంతం చేయండి

గోదావరిఖనిటౌన్: హనుమకొండలో 25న నిర్వ హించనున్న ఆటో యూనియన్ల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి శివరాజ్ పిలుపునిచ్చారు. స్థానిక గాంధీనగర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఆటోడ్రైవర్లు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా నిర్వహించే సమావేశానికి జిల్లా నుంచి ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్లు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ కార్పొరేషన్ అధ్యక్షుడు అంబాల శం కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకు లు కాసిపేట రాజయ్య, కాంపెల్లి శ్రీనివాస్, రేణికుం ట్ల సురేశ్, ఎండీ ముజీద్‌ఖాన్, జి.మహేందర్, ఎస్.సురేశ్, రాజ్‌కుమార్, రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జానపద దినోత్సవం

గోదావరిఖనిటౌన్: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి సరిగమలు, రామగుం డం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయకాలనీలోని రెయిన్‌బో పాఠశా లలో గురువారం రాత్రి ప్రపంచ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జానపద కళల పరిరక్షణకు కృషి చేస్తున్న యక్షగాన కళాకారు లు సోగాల వెంకటి, డప్పు వాయిద్య కళాకారుడు గాజుల రమేశ్, బోనాల నృత్య శిక్షకులు రామిల్ల సర్వేశ్, మేకప్ కళాకారుడు అంజయ్య, కోలాట శిక్ష కులు తిరుపతి, పోతరాజు విన్యాసాల కళాకారుడు ఒడ్డేపల్లి సందీప్ కళాకారులను సన్మానించారు. పలువురు కళాకారులు ఆలపించిన జానపద గేయా లు అందరినీ ఆకట్టుకున్నాయి. గోదావరి సరిగమ లు నిర్వాహకులు పీఎస్ అమరేందర్, దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, శంకర్, స్వామి, అంజయ్య, చంద్రపాల్, గట్టయ్య, మేజిక్ హరి, అశోక్, కుమార్ పటేల్, రమాకాంత్ తిరుమల్, విజయ్‌కుమార్, మల్లిక్, గద్దల శశిభూషణ్, ప్రేమ్‌కుమార్, భాగ్య, కనకయ్య, డాక్టర్ శంకర్ లింగం పాల్గొన్నారు.

పొత్కపల్లిలో క్రీడలు ప్రారంభం

ఓదెల: మండలంలోని పొత్కపల్లి హైస్కూల్లో 68వ జాతీయ క్రీడల్లో భాగంగా మండల స్థాయి క్రీడలను ఎంఎస్‌వో రమేశ్, ప్రధా నోపాధ్యాయులు సాం బయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ క్రీడలను బాలురు, బాలికలు సద్వినియోగం చేసు కోవాలన్నారు.